క్లుప్తంగా

సజావుగా సాధారణ సమావేశం



అయిజ: మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అధ్యక్షతన కమిషనర్ నర్సయ్య కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణాభివృద్ధికి సంబంధించి 10 అంశాలను సమావేశంలో ప్రవేశపెట్టారు. మున్సిపల్ ఏఈ గోపాల్, వాటిని చదివి వినిపించారు. కౌన్సిలర్లు 9 అంశాలను ఆమోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

గద్వాల క్రైం: స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాలు మరువలేనివని సీఐ శివకుమార్ అన్నారు. సోమవారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో సిబ్బంది వారి త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఆంగ్లేయులపై పోరాడిన తీరు భావి తరాలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాల వల్లే దేశ స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్‌కుమార్, శ్రీనివాస్, నయీం, రజిత ఉన్నారు.

మన ఊరు మన బడి పనుల పరిశీలన



రాజోళి: మండలంలోని పెద్ద ధన్వాడలో సోమవారం మన ఊరు మన బడి పనులను ఎంపీడీఓ గోవింద రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించిన పనులు, రంగులు, పాఠశాల భవనాలకు మరమ్మతు పనులు పూర్తిదశకు చేరుకున్నాయన్నారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాన్‌దొడ్డి, ననసూరు గ్రామాల నర్సరీలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందచేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ



అయిజ: దళిత శక్తి ప్రోగ్రాం నాయకుడు విశారదన్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జ్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం పాదయాత్రకు మద్దతుగా పట్టణంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానిన నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో కన్వీనర్ సునీల్, రాజోళి మండల అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు చైర్మన్‌కు సన్మానం



గట్టు: గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌గౌడును సోమవారం ఎంపీపీ విజయ్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా పూలబొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచు నర్సింహులు, చాగదోన మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప, పరమేష్, దానప్ప తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు నివారణపై ప్రతిజ్ఞ

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలలో సోమవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై ఆయా గ్రామస్తులతో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు హైస్కూల్, కళాశాల విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.



గాంధీజీ ఆశయాలు సాధిద్దాం



అయిజలో నివాళులర్పిస్తున్న నాయకులు



గద్వాలలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న రియల్ ఎస్టేట్ ఏజెంట్స్

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుర్వ నాగరాజు, ముబీన్, శ్రీనివాస్ యాదవ్, బాలు, చిన్న, రామమూర్తి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బిలకంటి రాము, నాయకులు మెడిశెట్టి బాలస్వామి, బాణాల సునీల్, నరహరి శ్రీనివాసులు, బిలకంటి సురేష్, మరిడి శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని పాల్వాయిలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజారెడ్డి, బీఆర్ఎస్ చెందిన నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు శివరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, సీతారాంరెడ్డి, వెంకటన్న, అజయ్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అయిజ: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది జాతీయ కుష్ఠురోగ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని మండల కేంద్రం, తక్కశీలలో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా మౌనం పాటించారు. తక్కశీలలో ఎంపీపీ బీసమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.



ఉండవెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



మల్దకల్‌లోని పాల్వాయిలో..

బాలల సంరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ

రాజోళి: బాలల సంరక్షణ అందరి బాధ్యత అని తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలను కార్మికులుగా మార్చకుండా, బాల్య వివాహాలు చేయకుండా చేపట్టాల్సిన చర్యల గురుంచి చర్చించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను ప్రతి తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. గ్రామాల్లో జరిగే బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ హనిమి రెడ్డి, నాగపుల్లయ్య, విక్రమసింహా రెడ్డి, చిన్నయ్య, విక్రమార్కుడు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ధరూరు: తెలంగాణ స్టేట్ క్యాడెడ్ క్యాటగిరి లెవెల్ చాంపియన్ షిప్ 2023 పోటీలలో మండల కేంద్రంలో విద్యార్థులు సత్తా చాటారు. శనివారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎన్ఎస్ఎఫ్ నగర్‌లో జరిగిన తైక్వాండో సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ చూపి ముగ్గురు గోల్డ్ మెడల్‌ను సాధించినట్లు కోచ్‌లు రషీద్, దర్శన్ తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు గాయత్రి, ఈశ్వర్, జాన్, అరవింద్, శ్రీనాథ్‌లు సెర్పింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు పద్మమ్మ, మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటన్నలు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న నాయకులు

విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా బోధన



నర్సన్‌దొడ్డిలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయురాలు

మల్దకల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ కొండారెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని అమరవాయి, బిజ్వారం జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం జానకమ్మ ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో మెరుగుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్పీలు పద్మావతి, పరుమన్న, బాలగౌడ్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా బోధించాలని నోడల్ అధికారి నరేష్ అన్నారు. సోమవారం మండలంలోని నర్సన్‌దొడ్డిలోని పాఠశాలలో ఉప్పేరు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డెమో క్లాసులు నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, రీసోర్స్‌పర్సన్లు షేక్షావలి, పెద్దయ్య, శేఖర్, ఐఈఆర్పీ మండల కో ఆర్డినేటర్ వెంకటేష్, సీఆర్పీ ఆజంపాషా, ఆయా పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రిసోర్స్‌పర్సన్ల సమస్యలు పరిష్కరించండి

అలంపూర్: అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహంను అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న మెప్మా రిసోర్స్‌పర్సన్లు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణ పేదరిక మహిళల్లో ఆర్థిక స్వావలంబనకు మెప్మా ఆర్పీలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 164తో మెప్మా ఆర్పీలు నష్టపోతారని పేర్కొన్నారు. ఈ జీఓ ప్రకారం వీఆర్ఎల్, స్త్రీ నిధి నిధుల నుంచి గౌరవ వేతం నిబంధనను తొలగించి ప్రభుత్వ పరంగా వేతనం ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో మెప్మా రిసోర్స్‌పర్సన్ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు సీఎస్ భారతి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ధనుంజయ్, సభ్యులు పరిమళ, మనిష, శివరాణి, రాజేశ్వరి, లత, ఆనందమ్మ, నాగలక్ష్మి, బాలరాజు, రమేష్ బాబు, నాగరాజు, రాముడు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే అబ్రహంకు వినతి పత్రం అందజేస్తున్న మెప్మా రిసోర్స్‌పర్సన్లు

ఎమ్మెల్యేను కలిసిన ఐకేపీ, వీఓఏలు

అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహంను నియోజకవర్గంలోని ఐకేపీ, వీఓఏలు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో అనిత ఆచారి, సుధాకర్ నాయుడు, శివశంకర్, హనుమంతు, రాజేష్, శేఖర్, మహేష్, రత్నం, ఈదన్న, రాజు, నరసింహ్మా, గంగన్న, చిన్న, గురు తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

గద్వాల: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని డీసీసీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ స్మారకార్థం స్థానిక ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఇన్విటేషన్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. జిల్లా పేరును రాష్ట్రం, జాతీయస్థాయిలో నిలిపేలా కృషి చేయాలని కోరారు. ప్రతి క్రీడాకారుడు జాతీయస్థాయి పోటీలను లక్ష్యంగా నిర్దేశించుకొని ఆడాలని సూచించారు. ప్రతిభను వెలికితీయడానికి పోటీలు దోహదం చేస్తాయన్నారు. అంతకుముందు వివిధ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, గౌస్, నల్లారెడ్డి, ఇసాక్, రఘు, వెంకటేష్, ఇలియాస్, కౌసర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో రెండు గొర్రెలు మృతి



రాజోళి: వీధి కుక్కలు దాడి చేయడంతో రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని తూర్పు గార్లపాడులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దాసన్న గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం గొర్రెలకు మేత తీసుకు రావడానికి బయటకు వెళ్లగా వీధి కుక్కలు గొర్రెలపై ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనలో రెండు గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు ఇంటికి వచ్చే సరికి అప్పటికే మృతి చెందిన గొర్రెలను చూసి కన్నీటిపర్యంతం అయ్యాడు. గొర్రెల విలువ రూ.20 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

యువకుడి రిమాండ్

గద్వాల క్రైం: విద్యార్థినిని వేధింపులకు గురి చేసిన యువకుడిని సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ రెండో ఎస్ఐ అబ్దుల్‌షుకూర్ తెలిపారు. రెండు రోజుల కిందట వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడిన ఫొటోలను సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేస్తానని బెదిరించి వేధిస్తున్నాడు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

గద్వాల క్రైం: పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో గుర్తు తెలియని వృద్ధుడి(70) మృతదేహంను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పట్టణ రెండో ఎస్ఐ అబ్దుల్‌షుకుర్ సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహంను జిల్లా ప్రభుత్వాసుపత్రి తరలించారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయం



అలంపూర్: పట్టణ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో జరుగుతున్న అంతర్గత డ్రైనేజీ పనులను కమిషనర్ నిత్యానంద్, మున్సిపల్ ఏఈ మేఘనాథ్ గౌడ్‌లతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు వేగవంతంగా నాణ్యతగా చేపట్టాలన్నారు. వార్డులో రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. బస్టాండ్ ప్రాంతంలో ఉన్న డబ్బాలను రెండు అడుగుల మేరకు వెనక్కి వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జయలక్ష్మి, నాయకులు మోక్తార్, శేఖర్ తదితరులు ఉన్నారు.

చింతల వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెబ్బేరు: మండలంలోని రంగాపూర్‌లోని చింతల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం, గండదీప, బొడ్రాళ్ల పునఃప్రతిష్ఠన కోసం ఘనంగా ఏర్పాట్లు చేశారు. చింతల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వేదపండితులతో విశ్వక్సేనారాధన, పుణ్యహావాచనం పూజలు చేశారు.

వైభవంగా మధ్వ నవమి రథోత్సవం

ధరూరు: కృష్ణానది పరివాహక ప్రాంతంలో వెలసిన పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడో రోజు సోమవారం మధ్వ నవమి పూజలు చేశారు. ఈ సందర్భంగా రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి రథాన్ని పూలతో అలంకరించారు. ముందుగా స్వామివారిని రథంపై ప్రతిష్ఠించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఆంజనేయ స్వామి స్మరణతో రథాన్ని ముందుకు లాగుతూ భక్తిని చాటుకున్నారు. వారం రోజులుగా కనుల పండువగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్ రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గిరిరావు, ఈఓ కవిత, ఆలయ ప్రధాన అర్చకులు మధ్వాచార్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

పంటల వివరాల నమోదు తప్పనిసరి



పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ సక్రియానాయక్

అలంపూర్ రూరల్: యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఏడీఏ సక్రియానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కాశీపూర్ క్లస్టర్ పరిధిలో కాశీపూర్, శింగవరంర్యాలంపాడ్, సూల్తాన్‌పూర్ గ్రామాలను ఏడీఏ సక్రియానాయక్ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు అయిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ శిరీష, వీఆర్ఏ ముర్తుజావలి, రైతులు ఉన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

మల్దకల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాల్వాయిలో కంటి వెలుగు కేంద్రాలను సర్పంచు శివరామిరెడ్డిలో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, బీఆర్ఎస్ నాయకుడు సీతారాంరెడ్డి, అజయ్, ఎల్లప్ప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో మొత్తం 159 మంది, క్యాతూర్ పీహెచ్‌సీలో 142 మంది పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రసూణ రాణి, డాక్టర్ హేమమానస, డాక్టర్ రామస్వామి, మండల ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మీకాంత్, హెచ్ఏ బాలీశ్వరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవపాడు: కంటి వెలుగును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అడిషనల్ డీఆర్డీఓ నాగేంద్ర, మండల ప్రత్యేక అధికారి అన్నారు. సోమవారం మండలంలోని చంద్రశేఖర్‌నగర్‌లో కంటి వెలుగును ఆయన ప్రారంభించారు. అనంతరం గాంధీ వర్ధంతి జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హేమమానస

ధరూరు: మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు నిర్వహిస్తునట్లు డాక్టర్ సౌజన్య, ఆప్తామాలజిస్ట్ రియాజ్‌లు అన్నారు. సోమవారం కంటి వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ ఎర్రన్న, సూపర్‌వైజర్ హిర్యానాయక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

అయిజ: ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు 4 నెలల వయసున్న దూడల నుంచి 8 నెలల వయసున్న దూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు వెటర్నీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ స్వరూపారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న రాజాపురం, పులికల్, బైనిపల్లి, 31న కొత్తపల్లి, సింధనూరు, కుటుకనూరులో, ఫిబ్రవరి 1న మూగోనిపల్లి, తొత్తినోనిదొడ్డి, భూంపురం, 2న ఉత్తనూరు, ఈడుగోనిపల్లి, సంకాపురం, 3న ఎక్లాస్‌పురం, బింగుదొడ్డి, దేవబండ, 4న ఉప్పల, తూంకుంట, చిన్న తాండ్రపాడు 6న కేశవరం, మేడికొండ, నౌరోజ్ క్యాంపు, 7న పర్దిపురం, వెంకటపురం, కిష్టపురం, 8న యాజదిన్నె, జడదొడ్డి, గుడుదొడ్డి, కురువపల్లి గ్రామాల్లో దూడలకు టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: పశువులలో వచ్చే బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణకు టీకా తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వ్యాధి పశువులకు సోకడం వల్ల పశు ఉత్పత్తి, పునరుత్పత్తి, గర్భస్రావం, వంధత్వం వంటి సమస్యలు అధికంగా వస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 10 వరకు గ్రామాల్లో నిర్వహించే టీకా కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

హర హర మహాదేవ..

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు బీచుపల్లికి చేరుకొని పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం దేవాలయంలో శివలింగాన్ని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. శివనామస్మరణ మార్మోగింది.

మానవపాడు: మండలంలోని చెన్నిపాడులో సోమవారం శివమాలధారులు మెట్ల పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివస్వామి చెన్ను నివాసంలో ఏర్పాటు పూజా కార్యక్రమంలో శివనామస్మరణ మార్మోగింది. కార్యక్రమంలో శివస్వాములు కృష్ణ, వెంకటేష్, బ్రహ్మన్న, గోపాల్, ఉశ్వేన్, రవి, లింగేష్, స్వాములు, తిరుమలేష్, రాజేష్ పాల్గొన్నారు.



చెన్నిపాడులో మెట్ల పూజలో స్వాములు

ధరణి పోర్టల్‌తో రైతులకు అన్యాయం



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి

ధరూరు: ధరణి పోర్టల్‌తో రైతులకు అన్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పూర్తయ్యేవరకు ఇక్కడే కుర్చీ వేసుకొని పనులు పరిశీలిస్తానని సీఎం కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారు. అలంపూర్‌కు ప్రసాద్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం రూ.63 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇప్పటికీ పనులు పూర్తి చేయడం లేదన్నారు. అంబులెన్స్‌లు అందుబాటులో లేక పేద ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేక చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతబడే అవకాశాలున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ డీకే స్నిగ్ధారెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, జలగిరి అశోక్, గద్వాల అసెంబ్లీ ఇన్‌చార్జ్ కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్లు రామాంజనేయులు, తిరుమల్‌రెడ్డి, పార్లమెంటు కో కన్వీనర్లు సంజీవ్ భరద్వాజ్, నాయకులు కిష్టన్న, రామిరెడ్డి, రామన్న, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా విద్యుత్ కోతలు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని 33 కేవీ సబ్ స్టేషన్ నుంచి జాతీయ రహదారికి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సోమవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, మరల 2.30 గంటల నుంచి 5గంటల వరకు కరెంట్ కోత విధించారు. దాదాపు 6 గంటలు కరెంట్ కోతలు విధించడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. ఆన్‌లైన్ సేవలు బంద్ కావడంతో ఇబ్బందులు తప్పలేదు. సమయపాలన లేకుండా కరెంట్ కోతలు విధించడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వినియోగదారులకు కోతల సమయం తప్పనిసరిగా తెలపాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ అహ్మద్‌ను వివరణ కోరగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని విద్యుత్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



స్తంభంపై పనులు చేస్తున్న వర్కర్స్